# అభివృద్ధిని చూసి ఓటు వేయండి..

- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్
- శ్రీనగర్ కాలనీ డివిజన్‌లో ముమ్మరంగా ప్రచారం..
- పాదయాత్ర చేస్తూ.. ఓటర్లను పలకరిస్తూ ముందుకు..



హబీబ్‌బాగ్‌లో పాదయాత్రగా వెళ్తూ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

వెంగళరావునగర్, అక్టోబర్ 25 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపినాథ్ అన్నారు. బుధవారం శ్రీనగర్ కాలనీ డివిజన్‌లోని సోనాబాయి దేవాలయం, ఎల్లారెడ్డిగూడ, వడ్డెర బస్తీ, సుభాష్ నగర్, హబీబ్ బాగ్, సంజయ్ గాంధీ నగర్, తదితర ప్రాంతాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పాదయాత్రగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మాగంటి పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. దీంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలుకరిస్తూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాల్సిందిగా ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాగంటి మాట్లాడుతూ.. తాను ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజాసేవ తన ముందున్న లక్ష్యమని తెలిపారు. తాను ఎమ్మెల్యే అయినప్పటి నుంచి నిరంతరం ప్రజలతోనే ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేశానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల కోసం అసరా పింఛన్లు, ఒంటరి మహిళలకు పింఛన్లు, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, కంటి వెలుగు, రైతుబంధు, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ లాంటి అనే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. జూబీహిల్స్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పరిచి చూపించానని, అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేశానన్నారు. మరోసారి కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించి.. నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్ళేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, డివిజన్ నాయకులు మధు యాదవ్, రజాక్, మారుతీ, చిన్న బాబు, మోహన్, జగన్ సోనీ, ఫయాజ్, సంతోష్ గౌడ్, నాగరాజ్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధి చేసిన పనులకు సంబంధించి కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న మాగంటి..

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ప్రణాళికలు

- జూబ్లీహిల్స్‌లో 70 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లు
- పోలింగ్ స్టేషన్లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు
- రాజకీయ పార్టీల కదలికలపై నిఘా..
- జూబ్లీహిల్స్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవి



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌లను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవి

జూబ్లీహిల్స్,అక్టోబర్ 25 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పోలింగ్ స్టేషన్లలో పూర్తిస్థాయి భద్రత చర్యలు చేపడుతున్నామని సికింద్రాబాద్ ఆర్డీఓ, జూబ్లీహిల్స్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవి తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూత్‌లను అధికారులతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..పోలింగ్ స్టేషన్‌లలో నిఘా పెంచేందుకు సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల ప్రచారం నుంచి కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లతో పాటు వీడియో సర్వైలెన్స్ టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల పకడ్బందీ నిర్వహణకు నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ స్టేషన్‌ల పరిధిలో 32 మంది సెక్టోరియల్ ఆఫీసర్లతో పాటు సుమారు 100 మంది అధికారులను నియమించినట్లు తెలిపారు. ఒక్కో ఫ్లయింగ్ స్క్వాడ్‌లతో పాటు ఒక సెక్టోరియల్ ఆఫీసర్ టీమ్‌లో నలుగురు చొప్పున పోలీసుల బృందం విధులు నిర్వహిస్తుందని తెలిపారు.

### సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లపై నిఘా..

సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లపై నిఘా పెంచనున్నట్లు ఆర్వో రవి వెల్లడించారు. ఇందులో భాగంగా ఆయా కేంద్రాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 70 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లను గుర్తించినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో మొత్తం 329 పోలింగ్ స్టేషన్లకు గానూ అదనంగా 6 యాక్సలరీ పోలింగ్ స్టేషన్లు పెంచడంతో 335 పీఎస్‌లు ఏర్పాటయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలో గుర్తించిన 70 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో అదనపు పోలీసు బలగాలను మోహరించనున్నట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 8+8 చొప్పున 16 మంది ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీడియో సర్వైలెన్స్ టీమ్‌లతో రాజకీయ పార్టీల కదలికలపై పూర్తిస్థాయి నిఘా పెట్టనున్నట్లు వెల్లడించారు. ఆయా పార్టీల ప్రచార కార్యక్రమాలకు సువిధ పోర్టల్‌లో 48 గంటల ముందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టే రాజకీయ పార్టీలపై ఎన్నికల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించేవారిపై చర్యలకు సీ- విజిల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.

## బీఆర్ఎస్‌కు పెరుగుతున్న బలం

**మంత్రి తలసాని సమక్షంలో పార్టీలో చేరిన సనత్‌నగర్, జెక్‌కాలనీల మహిళలు**



మంత్రి తలసాని సమక్షంలో బీఆర్ఎస్ చేరిన సనత్‌నగర్‌కు చెందిన మహిళలు

అమీర్‌పేట్, అక్టోబర్ 25 : ఎన్నికలు ఏవైనా తటస్తుల ఓట్లు ఎంతో కీలకమైనవి. ఏదో ఒక పార్టీ పట్ల అభిమానాన్ని చాటుతూ చాలామంది ఓట్లు వేస్తుంటారు.. అయితే తటస్థులు మాత్రం అప్పటివరకు జరిగిన అభివృద్ధి, తాజా రాజకీయ పరిస్థితులపై ఒక అంచనాకు వచ్చి తమ ఓటు ఎవరికి వేయాలని ఆలోచన చేస్తుంటారు. అటువంటి ఓట్లు ఏ పార్టీకైనా ఎంతో కీలకమని చెప్పవచ్చు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చొరవతో సనత్‌నగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రత్యక్షంగా పరిశీలిస్తున్న పలువురు తటస్థులు తమ వైఖరిని స్పష్టంగా వెల్లడించేందుకు సమాయత్తమవుతున్నారు. సనత్‌నగర్, జెక్‌కాలనీలకు చెందిన పలువురు మహిళలు మంత్రి తలసాని చేపట్టిన అబివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకునేందుకు ముందుకు వచ్చారు. ఎవరి ప్రమేయం లేకుండానే బుధవారం ఉదయం వారంతా మారేడ్‌పల్లిలోని మంత్రి నివాసానికి చేరుకుని ఆయన్ను కలిశారు. తామంతా మద్దతుగా నిలిచి వచ్చే ఎనికల్లో బీఆర్ఎస్ గెలుపులో భాగస్వాములమవుతామని మంత్రికి వివరించారు. సానుకూలంగా స్పందంచిన మంత్రి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వారిలో జెక్‌కాలనీకి చెందిన హైమ, స్వరూప, హరిత, సుమ, భాగ్యలత, అమరావతి, జ్యోతి, శ్రీలత, లక్ష్మి, వాణి, భారతి, సింధు తదితరులు ఉన్నారు.

### వయోధికులు సైతం..

సనత్‌నగర్, అమీర్‌పేట్ డివిజన్లకు చెందిన వయోధిక సంఘాల ప్రతినిధులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి తమ మద్దతు తెలిపారు. రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి డి.పార్థసారధి నేతృత్వంలో రెండు డివిజన్లకు చెందిన వయోధిక పైరులు బేషరతుగా తమ మద్దతు తెలిపేందుకు ఇటీవలే మంత్రిని కలిశారు. వయోధికుల సంక్షేయానికి మంత్రి పెద్ద పీట వేస్తున్నారని, సంఘాల కార్యకాలాపాలకు అన్ని విధాలా చేయూతనందిస్తున్న మంత్రికి స్వచ్ఛందంగా మద్దతు పలుకుతున్నట్లు తెలిపారు.

### హమాలీబస్తీలో వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠ

బన్సీలాల్‌పేట్/అడ్డగుట్ట, అక్టోబర్ 25 : పద్మారావునగర్‌లోని హమాలీబస్తీలో బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో బస్తీవాసుల చిరకాల వాంఛ అయిన బొడ్రాయి ఏర్పాటుతో బస్తీలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఫేజ్-1, ఫేజ్-2 బస్తీలకు చెందిన వెయ్యి కుటుంబాలు ఐక్యంగా పూజలకు హాజరు కావడం విశేషం. ముందుగా చండీహోమం నిర్వ హించారు. అనంతరం బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. బస్తీ ప్రజలు క్షేమంగా ఉండాలని ఆశీర్వదించారు. ముఖ్య అతిథులుగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావుగౌడ్, బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, మెట్టుగూడ కార్పొరేటర్ ఆర్.సునీత, బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇన్‌చార్జి జీ.పవన్‌కుమార్‌గౌడ్, నాగులూరి సాయిబాబా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ స్వయం పాలనలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నదే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. హమాలిబస్తీ ప్రజలకు తాము ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, సమస్యలను పరిష్కరిస్తానన్నారు. సీఎం కేసీఆర్ హమాలీబస్తీని సందర్శించారని, ఇక్కడి ప్రజల అవస్థలు చూసి చలించిపోయారని, పేదల కోసం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించాలని ఆయన సూచించారని పేర్కొన్నారు. త్వరలోనే అందరూ ఏకాభిప్రాయానికి వస్తే అందరికి రెండు పడక గదుల ఇండ్లు వస్తాయని చెప్పారు. వైద్యం ఖరీదు కావడంతో పేదల కోసం బస్తీ దవాఖాన ఏర్పాటు చేశామని తెలిపారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఈ బొడ్రాయి ఏర్పాటు ఇప్పుడు నగరంలో కూడా జరుగుతుండటం అభినందనీయమన్నారు.

### 27 నుంచి 'మహిళల ఆరోగ్య సంరక్షణ'పై అంతర్జాతీయ ఆయుర్వేద వైద్య సదస్సు

వెంగళరావునగర్, అక్టోబర్ 25 : మహిళల ఆరోగ్య సంరక్షణపై అంతర్జాతీయ ఆయుర్వేద వైద్య సదస్సు ఈ నెల 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు సదస్సు జరగనుందని ఎర్రగడ్డ ప్రభుత్వ ఆయుర్వేద ప్రసూతి స్త్రీ నిపుణురాలు డాక్టర్ సులోచన అరిగె బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహారాష్ట్ర, కోల్హాపుర్ లోని శివాజీ విశ్వవిద్యాలయంలో ఈ సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు దేశ నలుమూలల నుంచే కాకుండా పలు దేశాల నుంచి మహిళా వైద్యులు, ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు పాల్గొనన్నారు. ఈ సదస్సుకు ఎర్రగడ్డ ప్రభుత్వం ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ జ్ఞానేశ్వర్ రెడ్డి, డాక్టర్ పి.యశోద, డాక్టర్ సునీత జోషితో పాటు పలువురు వైద్యులకు ఆహానం అందిందని.. సదస్సులో పాల్గొని ఆయుర్వేద వైద్యం పై ప్రసంగిస్తారని తెలిపారు.